క్లుప్తంగా

వీరజవాన్లకు నివాళులు



నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అనంతగిరి: ఆపరేషన్ సింధూర్‌లో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన వీరజవాన్ల త్యాగాన్ని ఈ దేశం ఎన్నటికీ మరిచిపోదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం తన నివాసంలో పార్టీ నాయకులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపాల్, మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వెంకటయ్యముదిరాజ్

కుల్కచర్ల: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని కుల్కచర్ల బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటయ్యముదిరాజ్ అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలో క్రికెట్ టోర్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడల్లో పాల్గొనడం వల్ల స్నేహ భావం పెరుగుతుందన్నారు. అనంతరం వెంకటయ్యముదిరాజ్ టోర్నీ నిర్వాహకులకు రూ.5వేల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందించారు. క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రలింగం, మైపాల్, రమేష్, మహేష్, తిరుపతి, రవి, కొండ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



క్రికెట్ ముగింపు వేడుకలో క్రీడాకారులు, గ్రామస్తులు

కందుకూరు: దాసర్లపల్లిలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన జట్లకు ట్రోఫీలతో పాటు నగదు అందజేశారు. అంతకుముందు క్రికెట్ పోటీల సందర్భంగా గ్రామానికి చెందిన కుర్మమోని జయేందర్ రూ.50వేలు, పేరం గ్రూప్ సంస్థ టీషర్టులు, మాజీ సర్పంచ్ బాలమణిఅశోక్ రూ.5వేలు, మారమోని రాజు బ్యాట్లు, బంతులు, ఏర్గమోని నరసింహా రూ.2,500లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నరసింహా, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల నృత్య ప్రదర్శన



జ్ఞాపికలతో చిన్నారులు

తాండూరు టౌన్: సర్వ కళాకారుల సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఆదివారం 'వందే జనని భారతి, సంగీత నృత్య నీరాజనం' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో తాండూరు చిన్నారులు నృత్య ప్రదర్శన ఇచ్చారు. స్థానిక వీఎస్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారులు 'ఓ సైనిక' అనే పాటకు నృత్యం చేశారు. ఇండియన్ ఆర్మీ పరాక్రమాలకు, వీర జవాన్లకు నివాళిగా అద్భుత ప్రదర్శనతో అందరినీ అలరించారు. అనంతరం సర్వ కళాకారుల సంక్షేమ వేదిక నిర్వాహకుడు డ్యాన్స్ మాస్టర్ వెంకటేశ్‌కు, చిన్నారులకు జ్ఞాపికలు అందజేశారు.

భక్తిశ్రద్ధలతో నవగ్రహాల ప్రతిష్ఠ



పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

అనంతగిరి: వికారాబాద్ మండలంలోని పెండ్లిమడుగు గ్రామంలో శని, ఆదివారం భక్తిశ్రద్ధలతో నవగ్రహాల ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పనివేళల్లో మార్పు

ఉపాధి హామీలో వెసులు బాటు

- ఉదయం, సాయంత్రం నిర్వహణ
- పెరుగుతున్న ఎండల దృష్ట్యా నిర్ణయం
- కూలీలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు
- జాబ్‌కార్డ్ ఉన్న వారికి పనులు కల్పిస్తాం: అధికారులు



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

దౌల్తాబాద్: ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. వేసవి నేపథ్యంలో ఎండలు పెరుగుతున్న క్రమంలో కూలీలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పనివేళల్లో మార్పులు చేస్తూ రాష్ట్ర ప్రభు త్వం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు పనుల్లో వెసులు బాటు కల్పించింది. దీంతో కూలీలకు ఉపశమనం కలగనుంది.

ఉదయం 6నుంచి 12గంటల వరకు..

వేసవికాలంలో ఎండ తీవ్రత, వడదెబ్బ సమస్యలు పెరిగే అవకాశం ఉండడంతో ఉదయం 6గంటలనుంచి 12గంటల వరకు మాత్రమే ఉపాధి పనులు చేపట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అవసరమైతే సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు కూడా పనులు చేసుకునే విధంగా వెసులు బాటు కల్పించింది. ఉపాధి హామీ పనికి రోజు కూలి రూ.307లను నిర్దేశించింది. కేవలం ఉదయం సమయంలో పనులు చేపట్టడం వల్ల పూర్తిస్థాయిలో పనులు చేసేవారు. దీంతో వారికి దినసరి కూలి తక్కువగా వచ్చేది. ఎండలు అధికమవుతున్న తరుణంలో ఎండలనుంచి రక్షణ పొందుతూ పనులు చేసుకోవాలని సూచించారు. అవసరమైతే సాయంత్రం పనులు చేసుకునే అవకాశాన్ని అధికారులు కల్పించారు. అధికారులు దీని గురించి అవగాహన కల్పిస్తున్నారు. ఉపాధి హామీలో ప్రస్తుతం 2025–26 ఆర్థిక సంవత్సరానికి 2,57,000 పనిదినాలు కల్పించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకనుగుణంగా ప్రణాళికలు రూపొందించి పనులు నిర్వహిస్తున్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పనివేళల్లో మార్పులు తీసుకురావడంతో తమకు పూర్తిస్థాయిలో కూలి లభిస్తుందని కూలీలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వం తీసుకువచ్చిన వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలి. పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రతీ కూలికి నిర్దేశించిన డబ్బులు అందే విధంగా పనులు చేసుకునేందుకు వెసులు బాటు కల్పించింది. అర్హులైన ప్రతీ ఒక్కరికి పనులు కల్పిస్తాం.

– అంజిలయ్య, ఏపీఓ, దౌల్తాబాద్

తాగునీటి సమస్య పరిష్కరిస్తాం

మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు శాంతి



బోరుబండికి పూజచేస్తున్న మాజీ సర్పంచ్ శాంతి

బషీరాబాద్: తాగునీటి సమస్య పరిష్కరిస్తామని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు శాంతి పేర్కొన్నారు. మండల పరిధిలోని భోజ్యానాయక్ తండాలో రెండు రోజులక్రితం తాగునీటి సమస్య గురించి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే బోరు బావి తవ్వించడానికి నిధులు మంజూరు చేయించారు. ఈ మేరకు ఆదివారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు శాంతి బోరులారికి పూజ చేసి డ్రిల్లింగ్ ప్రారంభించారు. దీంతో ఆ బోరుకు నీళ్లు పుష్కలంగా రావడంతో మోటారు పెట్టి తండాకు నీటి సరఫరా చేసి దాహార్తి తీరుస్తామని మాజీ సర్పంచ్ తెలిపారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి, సహకరించిన పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్‌కు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుల్సా నాయక్, సేవ్యానాయక్, గోబ్ర్యా, శంకర్, కిషన్, రవి, బుజ్జిబాయి, సుమిత్ర, లక్ష్మి, సుశీల బాయి, రామ్, రవి, విట్టల్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న నాయకులు

కుల్కచర్ల: సీఎం సహాయ నిధి పేదలకు వరమని చౌడాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్పాటి అశోక్‌కుమార్ అన్నారు. కొన్ని నెలలక్రితం అనారోగ్యంతో ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్న పుట్ట నాగమణి కుటుంబానికి రూ.1,20,000, సంద్రమోని నిఖితకు రూ.24,000లు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిరుపేదలకు మెరుగైన చికిత్స చేయించుకోవడానికి ఈ సీఎం సహాయనిధి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాము, మాజీ ఎంపీటీసీ యాదయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రషీద్, ఉపాధ్యక్షుడు యాదయ్య, నాయకులు సన్యాసి కృష్ణయ్య, తొంబ చిన్నయ్య, బొర్ర రమేష్, శరత్‌కుమార్, నర్సింలు, వినయ్, మణికంఠ, వెంకటయ్య, బాలు, తదితరులు పాల్గొన్నారు.

చెంగోల్ యువత ఆదర్శంగా నిలవాలి



చెంగోల్‌లో క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న శంకర్‌యాదవ్, తదితరులు

తాండూరు రూరల్: చెంగోల్ గ్రామ యువత ఆదర్శంగా నిలవాలని సాయిపుత్ర హోం అధినేత భావనోళ్ల శంకర్‌యాదవ్ అన్నారు. గ్రామానికి చెందిన స్వర్గీయ చిన్నేలి శ్రీనివాస్‌యాదవ్ జ్ఞాపకార్థం చెంగోల్ ప్రీమియర్ లీగ్ నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్న మెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని బహుమతులు అందజే శారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడాలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నేలి అమల, అరుణ్, ఐశ్వర్య, సీనియర్ జర్నలిస్టు వేణుగోపాల్‌రెడ్డి, కందూకూరి రాజ్‌కుమార్, మనోహర్ యాదవ్, బంటు మల్లప్ప, రాము యాదవ్, పోచయ్య, సురేష్, రమేష్, వెంకట్‌రెడ్డి, లాలు, సలీం, రవి, శేఖర్, శ్రీను, నరేష్‌తో పాటు వివేకానంద యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అతివలు అన్ని రంగాల్లో రాణించాలి



నియామక పత్రాలను అందుకుంటున్న నూతన కమిటీ సభ్యులు

షాద్‌నగర్: పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బీసీసేన మహిళా మండల అధ్యక్షురాలు జక్కుల జలజ అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధి కందివనం గ్రామంలో సేన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా.. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో రాణించాలని సూచించారు. స్త్రీలు సంఘటితంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. కమిటీ మహిళా అధ్యక్షురాలిగా కావలి అనురాధ, ప్రధాన కార్యదర్శిగా యాదమ్మ, పలువురు సభ్యులను నియమించారు. అనంతరం నూతన సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, మేకల వెంకటేశ్, స్రవంతి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దుద్యాల్: మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హంసంపల్లి విద్యుత్ కేంద్రంలో మరమ్మతు పనుల వల్ల హంసంపల్లి, గౌరారం, చిలుముల మైల్వార్, లింగంపల్లి, నాజుఖాన్‌పల్లి, సత్తర్ కుంట తండా, చెట్టుపల్లి తండా, చౌదర్‌పల్లి గ్రామాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

బంట్వారంలో..

బంట్వారం: కోట్‌పల్లి, బార్వాద్ సబ్‌స్టేషన్ల పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు ఉన్నందునా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కోట్‌పల్లి ట్రాన్స్‌కో ఏఈ ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు తెలిపారు.

నేడు ప్రభుత్వ ఆస్పత్రి ప్రారంభం

బంట్వారం: వికారాబాద్ రాజీవ్‌నగర్ సమీపంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వాసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోమవారం పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోచారం వెంకటేశం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభిస్తారని సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేటి నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు

ధారూరు: మండలంలో సోమవారం నుంచి మూడు టీంలు భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నాయి. ఈ నెల 5న ప్రారంభమైన ఈ సదస్సులను ధారూరు, కోట్‌పల్లి మండల తహసీల్దార్లు రెండు టీంలుగా ఏర్పడి నిర్వహిస్తూ వచ్చారు. కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న డీపక్ సాంసన్ మూడో టీంతో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నారు. సోమవారం మండల పరిధిలోని ఎబ్బనూర్, హరిదాస్‌పల్లి, చింతకుంట గ్రామాల్లో ఈ సదస్సులు నిర్వహిస్తారని ధారూరు తహసీల్దార్ సాజిదాబేగం తెలిపారు.

పెళ్లి వేడుకలకు హాజరు

కొడంగల్ రూరల్: రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గురునాథ్‌రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి ఆదివారం మండలంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో డీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్లో పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాఘపురం బస్వరాజ్ మనుమరాలు అఖిత–శ్యాంతుకుమార్‌ల వివాహం జరిగింది. ఈ వేడుకలకు గురునాథ్‌రెడ్డి, ఎనుముల తిరుపతిరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

నేడు పద్మనాభస్వామి కల్యాణం

కొత్తూరు: మండల పరిధి పెంజర్ల గ్రామంలో అనంతపద్మనాభ స్వామి ఆలయంలో సోమ వారం స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నామని ఆలయ కమిటీ చైర్మన్ అనితారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

చెత్త సేకరణేది?

ఇండ్లల్లో పేరుకుపోతున్న వ్యర్థాలు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



మోమిన్‌పేటలోని ఓ ఇంట్లో పేరుకుపోయిన చెత్త

మోమిన్‌పేట: మోమిన్‌పేట గ్రామంలోని యూనియన్ బ్యాంకు కాలనీల్లో చెత్త సేకరణ నిర్వహించడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త సేకరణకు పంచాయతీ సిబ్బంది రావడం లేదని వారు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ విషయాన్ని పట్టించుకునే వారు కరువయ్యారు. దీంతో ఇండ్లల్లో చెత్త పేరుకపోతుందని కాలనీవాసులు చెబుతున్నారు. గతంలో ప్రయివేటు వారు చెత్త సేకరించి పంచాయతీ నుంచి డబ్బులు తీసుకొనే వారు. ప్రస్తుతం సిబ్బందికి సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో చెత్తసేకరణ నిలిపివేశారని కాలనీవాసులు వివరించారు. ఇండ్లల్లో చెత్త పేరుకుపోతుందని, దీంతో దోమలు, ఈగలు వ్యాపిస్తున్నాయని, చెత్తబుట్ట వద్ద దుర్వాసన వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడో దూరంగా వెళ్లి పడేయాల్సిన దుస్థితి నెలకొందని చెబుతున్నారు. పంచాయితీ సిబ్బందికి పలు మార్లు చెప్పినప్పటికీ ఫలితం లేదని చెబుతున్నారు. సమీపంలో చెత్త వేద్దామంటే చుట్టుపక్కల వారికి ఇబ్బందులు కలుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి తిరిగి చెత్త సేకరించేవిధంగా చర్యలు తీసుకోవాలని యూనియన్ బ్యాంకు కాలనీ వాసులు కోరుతున్నారు.

జోరుగా ధాన్యం కొనుగోళ్లు



చెంగోల్ కొనుగోలు కేంద్రంలో తూకం వేస్తున్న కార్మికులు

ప్రయివేట్, దళారులకు అమ్మొద్దు

తాండూరు రూరల్: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వరిధాన్యం కొనుగోళ్లు జోరందుకున్నాయి. తాండూరు మండలానికి సంబంధించి డీసీఎంఎస్ ఆధ్వర్యంలో చెంగోల్, గోనూర్ గ్రామాలతో పాటు తాండూరు పట్టణంలోని డీసీఎంఎస్‌లో వరిధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేశారు. చెంగోల్ కేంద్రంలో ఇప్పటి వరకు 2,800 క్వింటాళ్ల కొనుగోళ్లు చేశారని అధికారులు చెప్పారు. రైతులకు 25వేల గన్నీబ్యాగులు అందజేశారన్నారు. వరి ధాన్యం క్వింటాల్‌కు ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,320, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2,300లకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. సన్నరకం వడ్లకు అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. 17శాతం తేమ ఉండాలని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని డీసీఎంఎస్ ఇన్‌చార్జి సలాం పాషా పేర్కొన్నారు. ప్రయివేట్‌కు, దళారులను నమ్మి అమ్ముకోవద్దని సూచించారు.

వైభవంగా వీరభద్రేశ్వర జాతర



వీరభద్రేశ్వర ఆలయంలో హోమం చేస్తున్న భక్తులు

మర్పల్లి: మండల పరిధిలోని సిరిపూరంలో రెండు రోజులుగా భద్రకాళి వీరభద్రేశ్వర జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఆలయంలో హోమంతో పాటు భక్తులు పలు పూజలు చేపట్టారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానం చేపట్టారు. సోమవారం ఉదయం 11 గంటలకు భద్రకాళి వీరభద్రేశ్వర స్వామి కల్యాణం ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ మర్రి రాజేందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కల్యాణాన్ని వీక్షించడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆలయ కమిటీ చైర్మన్ మర్రి రాజీరెడ్డి కోరారు.

మాజీ ఎంపీపీ రమేశ్ ప్రత్యేక పూజలు

మండల పరిధిలోని సిరిపూరంలో నిర్వహించిన జాతరలో భాగంగా ఆదివారం మర్పల్లి మాజీ ఎంపీపీ బట్టు రమేశ్, ఆయా రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బట్టు రమేష్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు.

అమ్మ ప్రేమ వెలకట్టలేనిది

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



వృద్ధులకు చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి

షాద్‌నగర్: సృష్టిలో అమ్మ ప్రేమ వెలకట్టలేనిదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం యూవైసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ మండల పరిధి లింగారెడ్డిగూడ శివారులోని ఎఫ్‌సీఎస్ ఫౌండేషన్‌లో అనాథ వృద్ధులకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో అమ్మ అనే పిలుపు ఒక అందమైన అనుభూతి అన్నారు. మాతృ బంధం ఎంతో అద్భుతమైనదని, పిల్లల కోసం ఆమె పడే తపన వర్ణించలేనిదని పేర్కొన్నారు. సమాజంలో పిల్లలను ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో తల్లి కీలక పాత్ర పోషిస్తుందని, జీవితంలో ఆమె రుణం తీర్చుకోలేనిదని స్పష్టంచేశారు. అనంతరం వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు బాబర్‌ఖాన్, విశాల శ్రావణ్‌రెడ్డి, శివశంకర్‌గౌడ్, ఇబ్రహీం, ఖదీర్, ఆలియా సుల్తానా, రఘు నాయక్, సబియా సుల్తానా, యాస్మిన్, ఉస్మాన్, సోహెల్, మతానీ, సయ్యద్ సయూద్, అర్బాజ్, ఫౌండేషన్ నిర్వాహకులు గీతా థామస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి



విజేత జట్లకు నగదు, జ్ఞాపిక అందజేస్తున్న డీసీపీ శ్రీనివాస్ తదితరులు

- రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్
- ముగిసిన పీవీఆర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ

మొయినాబాద్‌రూరల్: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఖాజామోహియుద్దీన్, సీఐ పవన్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. మున్సిపాలిటీలో వారం రోజులుగా నిర్వహిస్తున్న పీవీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈ పోటీల్లో రెడ్డిపల్లి, అజీజ్‌నగర్ తలపడగా విజయం రెడ్డిపల్లిని వరించింది. రన్నర్‌గా అజీజ్‌నగర్ టీమ్ నిలిచింది. ఈ సందర్భంగా ప్రథమ విజేతకు రూ.లక్ష, రన్నర్‌కు రూ.50 వేల నగదును టోర్నీ నిర్వాహకులు పట్లోళ్ల బిందురెడ్డి, చెన్నారెడ్డి, సుజాతరెడ్డిలు అధికారుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. క్రీడలు శరీర దారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. అనంతరం టోర్నీ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో రెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ మోర శ్రీనివాస్, వ్యాపారవేత్త సత్తయ్య, ఏబీవీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.